# VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA) & NIVAS

## News Bulletin – 2

**విశాఖపట్నం** **తేది : 14.06.2021**

## ఆస్తి పన్ను పెంపు - నిరసన పోరాటం.

మూడు నెలల క్రితం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు వైఎస్ఆర్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. ఎన్నికలకు ముందు ఒక్క నయాపైసా పన్ను పెంచబోమని హామీ ఇచ్చారు. కానీ కొద్ది రోజులు తిరగకముందే పట్టణ ప్రజల ముక్కు పిండి మరీ పన్నులు వసూలు చేయడానికి రంగం సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో జారీ చేసిన 196,197,198 జీవోలు అమలు చేసేందుకు పావులు కదుపుతున్నది. టౌన్స్, నగరాల్లో ఆస్తి పన్ను మార్పు నోటిఫికేషన్ లు జారీ చేయిస్తున్నది. అలాగే భారీగా చెత్త పన్ను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయిస్తున్నది. మన విశాఖ లో కూడా జూన్ 3వ తేదీన ఆస్తి పన్ను మార్పు కోసం GVMC కమీషనర్ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేశారు. చెత్త పన్నుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా సిద్ధం చేశారు.

**GVMC కమీషనర్ ఇచ్చిన ముసాయిదా నోటిఫికేషన్ :**

మ్యున్సిపల్ కార్పొరేషన్స్ చట్టం 1955 ప్రకారం తేదీ 24.11.2020న రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవో నం. 198 ననుసరించి మూలధన విలువల ఆధారంగా ఆస్తి పన్ను విధించుటకు నిర్దేశించడమైనది. విశాఖ మ్యున్సిపల్ కార్పొరేషన్ (అధికార్ల) తీర్మానం 1976/2021 తేదీ 31.01.2021 లో నివాస గృహాలకు ఆస్తి మూలధన విలువలో 0.15%, నివాసేతర గృహాలకు 0.30% ఆస్తి పన్ను ప్రతిపాదించడ మైనది. ఖాళీ స్థలాలపై మూలధన విలువ లో 0.50% పన్ను ప్రతిపాదించారు నివాస గృహాలకు ప్రతిపాదించిన పన్ను Break up - సాధారణ పన్ను 0.075%, నీటి పన్ను 0.012%, డ్రైనేజీ పన్ను 0.017%, లైటింగ్ పన్ను 0.009%, కన్సర్వెన్సీ పన్ను 0.037%. వెరసి మొత్తం 0.15%.

ఈ మార్పులు 01.04.2021 తేదీ నుండి అమలు చేస్తారట.

పన్ను చెల్లించడం ఆలస్యం అయినా, plan లేకపోయినా, డీవియేషన్ ఉన్నా భారీ పినాల్టీ లు వేస్తారు.

వీటిపై అభ్యంతరాలు ఏమయినా ఉంటే జూలై 04 వ తేదీ లోగా GVMC ఆఫీసు లో దాఖలు పరచు కోవాలి.

సవరించ బోతున్న ఇంటి పన్ను కేసుల వారీ చూద్దాం.

1. కొమ్మాది లో ఒక అపార్ట్మెంట్:

ప్రస్తుతం చెల్లిస్తున్న ఇంటి పన్ను రు.1240/-లు.

అపార్ట్మెంట్ వైశాల్యం 1275 చ.అ.లు

కాంపోజిట్ రేటు చ.అ.కి రు.2600/-

అపార్ట్మెంట్ మూలధన విలువ 2600*1275 = 33,15,000/-

సవరించిన పన్ను ... 3315000*.15% = రు.4973/-

అంటే నాలుగు రెట్లయిందన్న మాట.

2. శాంతి పురం లో ఒక అపార్ట్మెంట్:

Area 1000sft.

Non resident apartment ( an apartment in a commercial area)

Present tax Rs.4200/-

Composite rate per sft. 5000/-

Apartment value .. 1000*5000= 50,00,000/-

Revised tax ... 5000000*.30% = Rs.15000/-

More than 3.5 times the present tax.

3. వేపగుంట లో ఒక ఇండివిడ్యువల్ ఇల్లు :

Present tax ...1000/-

Site area 160 sq yards

Land market rate as per Stamps & Registrations dept .... 18000/- per sq yard.

Site value ... 18000*160 = 2880000/-........A

RCC Building Plinth area... 950 sft

Construction value per sft ...1200/-

Construction value 950*1200= 1140000/-.....B

Please note 'No depreciation allowed.'

Capital value of the house ....A+B = 40,20,000/-

Revised tax ... 0.15%of4020000 = Rs. 6030/-

It is 6 times the present tax.

4. Individual house in Peda waltair.

Present tax .. 1560/-

Plot Area .. 80 sq yards

Land market rate per sq yard ...55000/-

Market rate of site ... 80*55000 = 4400000/-

RCC slab house

Constructed area ... 700sft.

Construction rate per sft ... 1200/-

Construction value .... 700*1200 = 840000/-

Total capital value of the house ....4400000+840000 = 5240000/-

Revised tax .... 0.15%of5240000 = 7860/-

It is 5 times the present tax

## చెత్త పన్ను :

చెత్త పన్ను వివరాలు బహిర్గతం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధిస్తున్నారు. అన్ని సిటీల్లో నూ ఒకే మాదిరిగా వడ్డిస్తున్నారు. గుంటూరు మ్యున్సిపల్ కార్పొరేషన్ వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఇంటికి, ప్రతి అపార్ట్మెంట్ కి నెలకు 120/- లు. నివాసేతర గృహాలకి నెలకి 200/- నుండి 15000/- దాకా వడ్డిస్తున్నారు.

పారిశుధ్య నిర్వహణ ఖర్చు అంటే సిబ్బంది వేతనాలు, వాహనాలు, ఆయిలు ఖర్చు, నిర్వహణ ఖర్చులు అన్నీకలిపి లెక్కగట్టి ఆ మొత్తాన్ని ప్రజల నుండి రాబడతారు. ప్రతి సంవత్సరం మంచినీరు, డ్రైనేజీచార్జీలు పెంచడానికి 196, 197 జీవోలు తీసుకువచ్చారు. నెలకు మంచినీటికి 100 నుండి 350 రూ. వరకు వసూలు చేసుకోవచ్చు. కొన్ని పట్టణాలలో నీటిమీటర్లు పెట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇంట్లో ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయో లెక్కపెట్టి ప్రతి మరుగుదొడ్డి మీద నెలకు 40రూపాయల వరకు డ్రైనేజిచార్జీలు కట్టాలి. మంచినీరు, డ్రైనేజీచార్జీలు ప్రతి సంవత్సరం పెరుగుతాయి. మంచినీరు, డ్రైనేజీకయ్యే ఖర్చు అంటే సిబ్బంది జీతాలు, కరెంట్చార్జీలు, ఇలా అన్నీ లెక్కకట్టి మొత్తాన్ని రాబడతారు. ఇవన్నీ చుట్టూ తిరిగి నగర ప్రజల పైనే పడతాయి. ఆస్థి పన్ను పెంపు ద్వారా 700 కోట్ల రూ. లు చెత్త పన్ను ద్వారా 180 కోట్ల రూ .లు నగర ప్రజలపై భారం పడుతుందని అంచనా.

## కేంద్ర ప్రభుత్వ షరతులు :

రాష్ట్రాలకు ఇవ్వ వలసిన GST వాటా ను ఇవ్వలేక కేంద్రం చేతులెత్తేసింది. తమకు రావాల్సిన GST వాటా ఇమ్మని రాష్ట్రాలు అడిగితే అప్పు లిప్పిస్తానని చెప్పింది. అప్పు లిప్పించమని రాష్ట్రాలు అడిగితే షరతులు విధించింది. ఆ షరతులేమిటి అంటే, పట్టణ సంస్కరణలు అమలు చెయ్యాలి, విద్యుత్ సంస్కరణలు అమలు చెయ్యాలి, Ease of doing Business కి అనుకూలంగా విధానాలు అమలు చెయ్యాలి, One nation- One ration card విధానాన్ని ఆమోదించాలి. ఈ షరతులకు ఒప్పుకుంటే మన రాష్ట్రానికి 2500 కోట్ల రూపాయల అప్పుని బ్యాంకుల చేత ఇప్పిస్తుంది. ఈ షరతులకు ఒప్పుకొని జగన్ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఈ పట్టణ సంస్కరణలు అమలు చేస్తున్నది. ఎంత దారుణం అంటే, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో అవార్డు లివ్వడానికి చెత్త పన్ను వసూళ్ల ఆధారంగా మార్కులు, ర్యాంకులు ఇస్తున్నది. స్మార్ట్ సిటీలు, అమృత్ పథకం, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తదితర అన్ని పథకాలను షరతులతో ముడి పెట్టి రాష్ట్రాలపైనా, జీవీఎంసీ లాంటి స్థానిక సంస్థలపైనా కేంద్ర సర్కారు పెత్తనం చేయడం గర్హనీయం.

## ప్రజా పోరాటాలు :

ప్రజలంతా కరోనా కష్టాల్లో ఉన్నారు రెండో దశ ఎంతో మంది ఆప్తుల ప్రాణాలు బలి గొన్నది. రాబోయే మూడో దశ ఇంకెంత తీవ్రంగా ఉంటుందో నని భయాందోళనలో ఆందోళనలో ఉన్నారు ప్రజలంతా. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రజలకు బాసటగా ఉండాలి., ఊహించ నలవి కాని భారాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ ప్రజలపై బనాయించడం ప్రజల జీర్ణించుకోలేక పోతున్నారు. దాదాపు ప్రతి రోజూ పెట్రోల్ చార్జీలు పెంచుతూనే ఉన్నారు. అందుకే అన్ని పట్టణాల్లోనూ ప్రజలు కరోనా నిబంధనలు పాటిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు .

## వార్డా – నివాస్ కార్యక్రమాలు:

ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య ఈ ఆస్తి పన్ను సవరణలపై రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచింది .వార్డా నివాస్ - సంఘాలు నవంబర్ నుండి ఆస్తి పన్ను పద్ధతి మార్పు, పన్ను పెంపుదల, పౌర సేవలపై పన్నుల పెంపుదల, యూజర్ ఛార్జీల పెంపుదల నిరసిస్తూ ప్రభుత్వం తో

పోరాడుతున్నారుప్రజలను చైతన్య పరుస్తూ సదస్సులు ., సెమినార్లు నిర్వహించారు .

ఈ అంశాలపై GVMC కౌన్సిల్ లో చర్చించి, తిరస్కరించాలని, విశాఖ నగర ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా పన్నులను నిర్ణయించాలని కోరుతూ నగర మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి గారికి మార్చి 29 వ తేదీన మెమొరాండం సమర్పించారు తెలుగు . దేశం ఫ్లోర్ లీడర్ శ్రీ పీలా శ్రీనివాసరావు గారికి కూడా మెమొరాండం సమర్పించారు .

GVMC కమీషనర్ గారు ఇచ్చిన ముసాయిదా నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూన్ 8 వ తేదీన వార్వా పత్రికా ప్రకటన చేసింది .

## రాజకీయ పార్టీలు :

రాష్ట్రంలోనూ, సిటీ లోనూ రాజకీయ పార్టీ లు CPM, CPI, ఇతర వామపక్ష పార్టీలు, TDP, Janasena, Loksatta పార్టీలు కూడా ఈ మార్పులను వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రెస్ మీట్ లు పెడుతున్నారు. సంయుక్తంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు .

## ప్రస్తుత కర్తవ్యం:

ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణ కర్తవ్యం ఏమిటంటే, నిరసన ప్రదర్శనలు జరుపుతూనే ముసాయిదా నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా స్థానిక అపార్ట్మెంట్ యజమానులు, వ్యక్తిగత ఇళ్ల యజమానుల వద్ద నుండి పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటిషన్లు GVMC కమీషనర్ కి పంపాలి .online లో కూడా పంపవచ్చు.

ఈ నెల 15, 16 తేదీల్లో సిటీ లోని వార్డు కార్యాలయాల వద్ద గాని, ముఖ్యమైన కూడళ్ల లో గాని వార్వా, నివాస్ సంయుక్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తారు. వాటిలో ప్రజలు హెచ్చు సంఖ్యలో పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని సభ్యులను కోరుతున్నాము.

GVMC కమీషనర్ గారికి సమర్పించ వలసిన పిటీషన్ నమూనా దిగువ ఇస్తున్నాము.

ఈ నమూనా లో ఇచ్చిన ముసాయిదా పిటీషన్ ని పేపర్ పై ప్రింట్ చేసుకొని దానిపై సంతకాలు చేసి, ఇతర వివరాలు రాసి, దానిని జీవీఎంసీ కమీషనర్ ఆఫీస్ కి పంపాలి లేదా సంతకాలు అయిన తరువాత , దానిని స్కాన్ చేసి జీవీఎంసీ కమీషనర్ కి మెయిల్ . చెయ్యవచ్చు.

**Mail id of GVMC Commissioner's Office.**

commissioner_gvmc@yahoo.co.in

**Petitions can be sent to this mail id.**

**గౌరవ కమిషనర్ గారికి,** **తేది................**
**మహా విశాఖ నగర పాలక సంస్థ,**
**విశాఖపట్నం.**

***విషయం :*** **3-6-2021 తేదీన విడుదల చేసిన ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు.**

తమరు 3-6-2021న జారీచేసిన ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ ఆర్ఓసి నెం.1346/220/ఎ1/డిసి(ఆర్) కు క్రింది కారణముల కారణంగా మేము అభ్యంతరాలు తెలుపుతున్నాము.

2021 జూన్ 4వ తేదీన పత్రికముఖంగా మీరు ఇచ్చిన ముసాయిదా నోటిఫికేషన్‌లో మున్సిపల్ చట్టం 1955 మరియు జి.వో ఎంఎస్‌నెం 198 ప్రకారం రిజిస్ట్రేషన్&స్టాంప్స్ డిపార్ట్‌మెంట్స్ వారు నిర్ణయించిన భవనములు మరియు వాటి స్థలముల మూలధన విలువ ఆధారంగా ఆస్తి పన్ను విధించుటకు 1-4-2021 నుండి అమలు చేయుటకు నివాసాలపై 0.15 నివాసయేత భవనాలపై 0.30, ఖాళీ స్థలాలపై 0.5 శాతం పన్ను శాతంగా ప్రతిపాదిస్తూ జూలై 4 తేదీలోపు లిఖితపూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని కోరినారు. ఈ కొత్త విధానం వల్ల ఆస్తి పన్ను 3 నుంచి 5 రెట్లు భారం మా మీద పడుతుంది. కరోనా కష్టకాలంలో మేము భరించలేము. దీనిని రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆస్తి పన్ను విధానం మార్పు అనగా మూలధన విలువ ఆధారంగా పన్ను వసూలు చేయాలని చట్టసవరణ చేసినప్పుడు కౌన్సిల్ అభిప్రాయం గాని, ప్రజల అభిప్రాయం గాని కోరలేదు. స్టేక్ హోల్డర్స్‌తో చర్చించలేదు. ఇది అప్రజాస్వామికం. మేము దీనిని తిరస్కరిస్తున్నాము. అంతేకాక 2021 మార్చి నెలలో మున్సిపల్ ఎన్నికలు జరిగి జివిఎంసిలో కొత్త కౌన్సిల్ మార్చి 18న ఏర్పడింది. ఏప్రిల్ 9న సమావేశం కూడా జరిపింది. కాని ఎన్నికైన కౌన్సిల్ వుండగా స్పెషల్ ఆఫీసర్ పాలనలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తేది.31-1-2021 న తీర్మానం నెం.1976/2021లో మీరు ప్రతిపాదించిన ఆస్తి పన్ను శాతాలను 3-6-2021న తేదీన ముసాయిదా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇది చట్ట విరుద్ధం. ఎన్నికైన కౌన్సిల్‌లో చర్చించకుండా స్పెషల్ ఆఫీసర్ పాలన తీర్మానానికి అనుగుణంగా ఇచ్చిన నోటిఫికేషన్ చెల్లుబాటు కాదు. పై పెచ్చు 2021 జూన్‌లో నోటిఫికేషన్ ఇచ్చి 2021 ఏప్రిల్ నుండి కొత్త విధానం అమలు చేస్తామనటం చట్ట విరుద్ధం.

జిఓఎంఎస్ నెం.198 ప్రకారం ప్రస్తుతం ఉన్న ఆస్తిపన్నుపై 15 శాతం మించి పెంచరాదని, 375 చదరపు అడుగుల లోపు వున్న ఇళ్లలకు ఏడాదికి 50 రూపాయలు మించి పన్ను వసూలు చేయరాదు. కాని మీరు ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఇవి లేవు. ఇది చెల్లుబాటు కాదు.

చెత్తమీద యూజర్ చార్జీలు నెలకి రూ.120/-లు చెల్లించాలని, డ్రైనేజీ చార్జీలు, మంచినీటి చార్జీలు కూడా జి.ఓ 196,197 లో పేర్కొన్న విధంగా వసూలు చేయాలని నిర్ణయించటం పౌరసేవాలను వ్యాపారీకరణ చేయడమే.

కరోనా సృష్టించిన భీభత్సం వలన తీవ్ర కష్టాలో వున్నాము. ఈ పరిస్థితుల్లో ఆస్తి పన్ను రద్దుచేయాల్సింది పోయి మాపై పెన్ను భారం మోపటం సమంజసం కాదు. కనుక మీరు ఇచ్చిన నోటిఫికేషన్‌ను తిరస్కరిస్తున్నాము. పాత పద్ధతుల్లోనే ఆస్తి పన్ను కొనసాగించాలని కోరుచున్నాము.

నమస్కారములతో...

అడ్రస్ :
పేరు :
డోర్ నెం : ఇట్లు
ఏరియా పేరు :
వార్డు నెం : సంతకం
టాక్స్ ఎస్సెస్‌మెంట్ నెం :
ఫోన్ నెం :



జూన్ 10 వ తేదీన **రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ** గారిని 78 వ వార్డు కార్పొరేటర్ శ్రీ బి గంగారావు మరియు వార్డు ప్రధాన కార్యదర్శి బిబి గణేష్ లు కలిసి ఆస్తి పన్ను విధాన మార్పు ప్రజలకు హానికరమని, భారీ మొత్తంలో ఆస్తి పన్ను పెంపు తగదని, ఆస్తి పన్ను, చెత్త పన్ను లపై జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి నిర్ణయం చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మెమొరాండం సమర్పించాము.

ఆస్తి పన్ను పెంపుదల పాత పన్ను పై 15% కి మించదని, దీనిపై రాద్ధాంతం చెయ్యవలదని శ్రీ బొత్స అన్నారు. 375 చ.అడుగుల కంటే తక్కువ వైశాల్యం ఉన్న ఇళ్లకు రూ.50/- లు మాత్రమే పన్ను విధిస్తారని అన్నారు. కానీ, ఈ విషయాలను జీవీఎంసీ నోటిఫికేషన్ లో రాయలేదని వివరించినా పట్టించుకోలేదు. విధాన మార్పు అసెంబ్లీ లో జరిగి పోయిందని, దానిని జీవీఎంసీ అమలు చెయ్యవలసిందేనని అన్నారు.

వాస్తవానికి ఈవిషయాలను రాష్ట్ర ప్రభుత్వం చట్టంలో చేర్చ లేదు. వాటిని GO లో మాత్రమే చేర్చారు. చట్టం లో లేకుండా GO లో మాత్రమే ఉన్న అంశాలను ఎప్పుడైనా ఎలాగైనా గుట్టు చప్పుడు కాకుండా మార్చు కోవచ్చు. పాత పన్ను పై 15% పెంపుకి, కొత్త పద్ధతిలో నిర్ణయించే పన్నుకి చాల కేసుల్లో చాల వ్యత్యాసముంటుంది. కొన్ని సంవత్సరాల పాటు ఈ తేడా కొనసాగుతుంది. కాబట్టి అంత కాలం ఆగకుండా ప్రజలు ఏమరుపుగా ఉన్నప్పుడు ఇలాంటి నిబంధనలను మార్చేయవచ్చు. అయితే, ఇదేమి ప్రజలకి పెద్ద రాయితీ కాదు. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిలో 5 ఏళ్లకు ఒకసారి పన్ను సమీక్ష చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి

ఏడాదీ చేస్తారు. 15% చొప్పున ప్రతి సంవత్సరము పెంచుకుంటూ పోతే, 5 ఏళ్లలో ఇప్పుడు చెల్లిస్తున్న పన్ను రెట్టింపు అయి పోతుంది. అదేమీ తక్కువ భారం కాదు.

## డిస్కమ్ ప్రైవేటీకరణ :

నయా సరళీకరణ విధానాలలో భాగం గా ప్రైవేటీకరణ జాడ్యం మోడీ ప్రభుత్వం లో జోరందుకుంది. ప్రభుత్వ రంగ సంస్థల ను చేజిక్కించుకోవడానికి కార్పొరేట్ల పన్నాగం ప్రైవేటీకరణ. ఈ ప్రైవేటీకరణ ద్వారా ప్రజాధనం హస్తగతం చేసుకోవడమే కార్పొరేట్ ల లక్ష్యం. కార్పొరేట్ ల కనుసన్నల్లో పాలకులు డాన్స్ చేస్తున్నారు. మోడి ప్రభుత్వం నోట 'ప్రభుత్వ రంగ సంస్థలు చావడానికే పుట్టాయి. నాలుగు తప్ప అన్ని ప్రభుత్వ రంగ సంస్థ లను అమ్మేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కొనడానికి ఎవరూ దొరక్క పోతే ప్లాంట్ ని మూసేస్తాం' అనే కరుకు మాటలు వింటున్నాం, తదనుగుణంగా చర్యలు కూడా చూస్తున్నాం. ఆత్మ నిర్భర్ భారత్ లో కూడా ప్రైవేటీకరణ ను మోడీ ప్రభుత్వం వేగవంతం చేస్తున్నది. ప్రైవేటీకరణ చెయ్యమని రాష్ట్రాలను కూడా వత్తిడి చేస్తున్నది. మన రాష్ట్రంలో డిస్కమ్ లను ప్రైవేటీకరణ చేసి విద్యుత్ సంస్కరణలు అమలు చెయ్యాలని, అది చేస్తేనే మన రాష్ట్రానికి అప్పు తీసుకునేందుకు అవకాశమిస్తానని జూన్ 9వ తేదీన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అదీ బహిరంగంగా చేస్తే బోనస్ పాయింట్స్ ఇచ్చి అదనపు రుణాన్ని కూడా ఇప్పిస్తానని చెప్పింది. తన షరతులన్నీ అమలు చేస్తే, రాష్ట్ర GDP లో అర శాతం అదనంగా రుణ సౌకర్యం కల్పిస్తామని లేఖలో పేర్కొంది. డిస్కమ్ ప్రైవేటీకరణ అనే మరో పెద్ద ప్రమాదాన్ని మనం ఎదుర్కోబోతున్నాము. ఆ పోరాటానికి కూడా మనం సన్నద్ధం గానే ఉండాలి.

.


## VARWA

అధ్యక్షులు N ప్రకాశ రావు, 9440662915, ప్రధాన కార్యదర్శి BB గణేష్, 9440133400, గౌరవాధ్యక్షులు ChLN శాస్త్రి, ఉపాధ్యక్షులు G విజయ్ కుమార్, కామేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీ లు GV రమణ, T కామేశ్వర రావు, కోశాధికా ర్లు Y క్రిష్ణ మోహన్ & NV రమణా రెడ్డి

## NIVAS

అధ్యక్షులు సి హెచ్ నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి పి నారాయణ మూర్తి, 9491789269, కోశాధికారి ఆర్ గణేష్ కుమార్.

---

B 25, Jeevan Soudha Apartments, MMTC Colony, HB Colony PO, Visakhapatnam, AP State - 530022.